దీపాదాస్ మున్షీని కలిసిన నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆదివారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని దీపా దాస్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా రానున్న మెదక్ పార్లమెంటు ఎన్నికలు, పార్టీ కార్యక్రమాల గురించి అడిగి తెలు సుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. నీలం మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కంకణ బద్ధు డినై పని చేస్తూ మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

సోమవారం | 04 మార్చి 2024 | www.navatelangana.com

మంత్రి దామోదర్ కూతురు రిసెప్షన్

హాజరైన మంత్రి పొంగులేటి, ప్రముఖులు

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష వివాహ రిసెప్షన్ చౌటకూర్ మండలం తాడ్దాన్‌పల్లి చౌరస్తా వద్ద ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, మాజీ ఎమ్మెల్యే ఎనుగు రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, అవినాష్ గౌడ్, కాటా శ్రీనివాస్ గౌడ్‌తో పాటు వివిధ పార్టీ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రిసెప్షన్‌లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఎక్కడికక్కడ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రిసెప్షన్‌కు వచ్చిన వారు భోజనాలు చేసేందుకు ఎక్కడికక్కడ భోజన గ్యాలరీలను ఏర్పాటు చేశారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని.. తాను ఎట్టి పరిస్థిల్లోనూ బీఆర్‌ఎస్‌ను వీడే ప్రసక్తే లేదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు స్పష్టం చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. గత కొన్ని రోజుల నుండి మీడి యాలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వార్తలు వస్తున్నాయని.. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. తాను రాజకీయంలో అడుగు పెట్టినప్పటి నుంచి బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి 2014లో ఎమ్మెల్యేగా ఓడినా.. తనపై నమ్మకం ఉంచి 2019, 2023లో తిరిగి బీఆర్‌ఎస్ నుంచి తనకే టిక్కెట్‌ను కేటాయించి గెలిపించారని.. అలాంటి పార్టీని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లేది లేదని స్పష్టం చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎంతో సహకరించారన్నారు. ప్రస్తుతం కూడా వారి సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఎవరికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను ఫోన్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ ప్రజలు, కార్యకర్తలు ఎలాంటి అవాస్తవలను నమ్మవద్దని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. భారీ మెజార్టీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు మరోకసారి కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారిని కిడ్నాప్ చేయబోయిన కేర్ టేకర్ అరెస్ట్

నవతెలంగాణ-జహీరాబాద్



చిన్నారి ఆలనాపాలనా చూసుకునేందుకు నియమించుకున్న కేర్ టేకర్.. ఆ చిన్నారినే కిడ్నాప్ చేసే ందుకు ప్రయత్నించగా పోలీసులు పట్టు కున్నారు. హైదరాబాద్‌లో కిడ్నాప్ చేసి మహారాష్ట్ర వైపు వెళ్తుండగా జహీరాబాద్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. జహీరాబాద్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మాదాపూర్‌లో ఉద్యోగాలు చేస్తున్న ఓ దంపతులు తమ చిన్నారిని చూసుకోవడానికి నుస్రత్ షాజహాన్ బేగంను కేర్ టేకర్‌గా పెటు కున్నారు. అయితే శనివారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికొచ్చిన ఆ దంపతులకు చిన్నారి కనపించలేదు. దాంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీస్‌లు వివిధ బస్‌సే షన్‌లలో సీసీ కెమెరాలను పరిశీలించారు. రాత్రి 10 గంటల సమయంలో చిన్నా రిని తీసుకుని ఓ మహిళ కర్ణాటక బస్సు ఎక్కినట్టు గమనించారు. వెంటనే అప్రమ త్తమే జహీ రాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో అదేరాత్రి సుమా రు ఒంటిగంట సమయంలో బస్సులను ఆపి తనిఖీ చేసి.. చిన్నారితో ఉన్న సదరు మహి ళను పట్టుకుని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. ఆదివారం స్థానిక మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో చిన్నారిని తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు.

దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రప ంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీయూ కోఆర్డినేటర్ సాగర్ మాట్లాడు తూ.. ప్రకృతి మనకు మరియు మన గ్రహానికి అందించే ప్రయోజనాలు, అందా న్ని ఆస్వాదించడానికి పర్యావరణ వ్యవస్థలు అవసరమన్నారు. కానీ ఇప్పటికే లెక్కలేనన్ని జీవజాతులు కనుమరుగైపోయాయన్నారు. రోజురోజుకు పెరుగు తున్న మానవ అవసరాల వల్ల వాతావరణ కాలుష్యం, జీవజాతులు, సహజ వనరులు, జీవ వైవిధ్యం దెబ్బతింటున్నదన్నారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా పచ్చ దనంతో విశాలమైన అటవీ ప్రాంతం ఉండేదని.. కానీ రానురాను వాటి విస్తీర్ణం తగ్గుతూ వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రపంచానికే ముప్పు తెచ్చే విధంగా తయారవుతుందన్నారు. కాబట్టి వన్యప్రాణుల సంరక్షణను ప్రతీఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అలాగే వ్యవసాయంలో సుస్థిర పద్ధతుల పాటిస్తూ వన్యప్రాణులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌జీ రైతులు, సహరైతులు, బీసీఐవర్కర్స్, ఎఫ్ఎఫ్స్ రాజు, రాకేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి చక్కని స్పందన లభించిందని మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో ఎంపీపీ జాప అరుణాదేవి, ముండ్రాయిలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 1438 మంది పిల్లలకుగాను 1405 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ అంజలి రెడ్డి తెలిపారు. మండలంలోని రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1418 మంది పిల్లలకు గాను 1364 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల మందు వేయడం జరిగిందని డాక్టర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఎవరైనా పిల్లలు తప్పితే సోమ, మంగళ వారం సైతం వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ఇంటింటికి వచ్చే వైద్య సిబ్బందికి సహకరిం చాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, స్వామి, జయమ్మ, పద్మా బాయ్, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



కొమురవెల్లి : పసిపిల్లల బంగారు భవిష్యత్తుకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పటకం లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ వో బుద్ధి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మర్రిముచ్చాలలో ఎంపీపీ తలారి కీర్తన కిషన్, మండల ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య అధికారి శంకర్శన్ ఆచార్య విపిన్‌లు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ బీఆర్‌ఎస్ టిక్కెట్ బిక్షపతికే!



- ఎంపీ బీ.బీ పాటిల్ రాజీనామాతో చిగురిస్తున్న ఆశలు
- ఎమ్మెల్సీ కవితకు ఆత్మీయ తమ్ముడిగా బిక్షపతికి గుర్తింపు
- జాగృతి తరపున భర్తీ చేయనున్నట్టు ఊహాగానాలు

సోషల్ మీడియా వేదికగా హల్చల్...



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ ప్రమోషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతికి జహీరాబాద్ పార్లమెంట్‌కు సంబంధించి బీఆర్‌ఎస్ టిక్కెట్ కన్ఫార్మ్ అయిందంటూ సోషల్ మీడియాలో హల్చల్ అవుతున్నది. ఎమ్మెల్సీ కవితకు ఆత్మీయ సోదరుడిగా పేరు తెచ్చుకున్న బిక్షపతికి.. జాగృతి తరఫున టిక్కెట్‌ను కేటాయించే యోచనలో పెద్దసారు ఉన్నట్టు ఊహాగానాలు వెలువడు తున్నాయి. సడెన్‌గా ఎంపీ బీ.బీ పాటిల్ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్టు అయింది. అంతేకాకుండా వీరశైవ లింగాయత్ కులానికి చెందిన ఓట్లు జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో అధికంగా ఉండడంతో.. అదే కులానికి చెందిన బిక్షపతికే పక్కాగా టిక్కెట్ వచ్చే అవకాశం ఉన్నదని పలువురు విశ్లేషకులు సైతం చెబుతున్నారు.

తెలంగాణ ఉద్యమంలో బిక్షపతి క్రియాశీలకంగా వ్యవ హరించారు. పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటూ అహర్నిషలు కష్టపడ్డారు. 2008లో జాగృతిలో చేరిన బిక్షపతి.. ఎమ్మెల్సీ కవితకు వీర విధేయుడిగా ఉంటూ వచ్చా రు. మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగ ారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా మూడు పర్యా యాలు సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించారు. 2018లో బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ గెలుపునకు అహ ర్నిశలు కృషి చేశారు. ఎన్నికల కంటే ముందు స్థానిక నాయ కత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే సంకల్పంతో యువతను, ప్రజలను చైత



న్య పరిచి జాగృతి పక్షాన సోషల్ మీడియా పక్షాన విస్తృ తంగా ప్రచారం చేశారు. ఈ క్రమంలో ఆయన కు అధి ష్టానం నుంచి మంచి గుర్తింపు వచ్చింది. దానికితోడు కేసీఆ ర్, ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులు మెండుగా ఉండడంతో ఎంపీ టిక్కెట్ కన్ఫార్మ్ అయినట్టు ఊహాగానాలు తెరలేస్తున్నాయి.

బీ.బీ పాటిల్ రాజీనామాతో...

జహీరాబాద్ ఎంపీ బీ.బీ పాటిల్ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంతో.. బిక్షపతికి లైన్ క్లియర్ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, మాజీమంత్రి హరీశ్‌రావుల ఆశీస్సులు బిక్షపతికి మెండుగా ఉన్నాయి. కాగా ఇప్పటి వరకు జహీరాబాద్ లో పార్టీ తరపున ఎవరు కూడా ముంద ుకు రాలేరు. దాంతో బిక్షపతికే టిక్కెట్ వచ్చే అవకాశం ఉన్నదని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది.

జహీరాబాద్ పార్లమెంట్‌లో లింగాయత్‌ఓట్లు కీలకం..

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో వీరశైవ లింగాయత్ సమాజం కులానికి చెందిన ఓట్లు అధికంగా ఉన్నాయి. ప్రతిసారి జరిగిన ఎన్నికల్లో ఈ కులానికి సంబం ధించిన ఓట్లు ఎక్కడపడితే అభ్యర్థి గెలుపు నల్లేరుపై నడకగా సాగుతూ వచ్చింది. బిక్షపతి వీరశైవ లింగాయత్ సమాజం కులానికి చెందిన వ్యక్తి కావడంతో.. ఆయనకే టిక్కెట్ కేటా యించాలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్టు పలువురు చెబుతున్నారు. యువకుడు, మృదు స్వభావి, అన్నా అంటే ఆదుకునే వ్యక్తి కావడంతో ఆయనకు విజయ అవకాశాలు కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నదని స్థానిక నాయకులు, యువత చెబుతున్నది.

అందోల్ నియోజకవర్గంలో సుమారుగా 2.50 లక్షల లింగయత్ ఓట్లు..

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తం ఓట్లు సుమారు 14 లక్షలు ఉండగా.. అందులో 2.50 లక్షల ఓట్లు లింగయత్ ఓట్లు ఉన్నాయి. ఇదే సామాజిక వర్గానికి చెందిన బిక్షపతికి ఈ ఓట్లు ఎక్కువగా పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దాంతో అధిష్టానం బిక్షపతి వైపు ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.

కేసీఆర్, కవితల స్ఫూర్తితో ఉద్యమంలోకి..

కేసీఆర్, ఎమ్మెల్సీ కవితల స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం వైపు బిక్షపతి అడుగులు వేశారు. కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి సంస్థలో 2008లో చేరి.. మండల కార్యదర్శి నుంచి రాష్ట్ర కార్యదర్శి స్థాయికి ఎదిగారు. తెలంగ ాణ సాంప్రదా య పండగల విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు కేసీఆర్ తనయ ఎమ్మెల్సీ కవిత ఏర్పాటు చేసిన జాగృతి సంస్థలో క్రియాశీలకంగా సేవలందిస్తున్నారు. కవితక్కకు ఆత్మీయ తమ్ముడిగా మంచి పేరు సంపాదించుకున్నారు. ముఖ్యంగా బతుకమ్మ పండగ సంబురాలకు నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు ఇన్చార్జిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. ఆయన సేవలను గుర్తించి తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ పదవి కట్టబెట్టారు. జోగిపేటలో డిగ్రీ పూర్తి చేసి తనకు వచ్చిన ఉద్యోగాన్ని కూడా లెక్కచేయకుండా టీఆర్‌ఎస్ పిలుపుమేరకు ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. నియోజకవర్గం, రాష్ట్రస్థాయిలో తనదైన శైలిలో కీలక పాత్ర పోషించారు. పార్టీ పిలుపులోని రైల్‌రోకో, సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్ సాగర హారం, సడక్ బంద్ వంటి అనేక నిరసన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆయనపైన అనేక ఉద్యమ కేసులు నమోదయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత నియోజకవర్గంలో ప్రతి ఏడాది దీక్షా దివస్, బతుకమ్మ సంబరాలు, రక్తదాన శిబిరాలు, పార్టీ కార్యక్రమాలు ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు.

విద్యార్థి దశ నుంచే పోరాటం..

నియోజకవర్గంలోని మర్వెల్లి గ్రామానికి చెందిన బిక్షపతి విద్యార్థి దశ నుంచే ఉద్యమ స్ఫూర్తిని అందిపు చ్చుకు న్నారు. మారుమూల ప్రాంతం నుంచి అంచెలం చెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో యువనేతగా అందరి మన్ననలు పొందారు. రాష్ట్రం ఏర్పడేంత వరకు ఎన్నో అవమానాలు, బెదిరింపులు వచ్చిన.. లెక్క చేయకుండా చెదరని ఆత్మవిశ్వాసంతో లక్ష్యం వైపు ముందుకు సాగారు.

సోషల్ మీడియాలో హల్‌చల్..

అందోల్ నియోజకవర్గం నుంచి బిక్షపతికి జహీరాబాద్ ఎంపీ టికెట్ కన్ఫార్మ్ అయిందని నియోజకవర్గంలోని యువత సోషల్ మీడియాలో హల్‌చల్ సృష్టిస్తున్నారు. అధిష్టానం తప్పకుండా ఎంపీ టికెట్ ఇస్తుందని ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ వేదికగా పోస్టులు పెడుతున్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

- ఎండిఆర్ ఫౌండేషన్ కో-పౌండర్ పృథ్వీరాజ్
- ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఎన్నో అరుదైన పక్షి జంతు జాతులు అంతరించిపోతున్నాయని, ఇప్పటికే చాలా జీవులు కనుమరుగైపోగా మిగతా వాటి మనుగడ ప్రశ్నా ర్థకంగా మారిందని.. కాబట్టి పుణ్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యతగా గుర్తెరగాలని ఎండిఆర్ ఫౌండేషన్ కో-పౌండర్ పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. బయోడైవర్సిటీ, హెరిటేజ్‌సైట్‌గా గుర్తింపు పొందిన అమీన్పూర్ పెద్దచెరు, పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల మండలాలను అనుకొని నర్సాపూర్ వరకు 15వేల ఎకరాల్లో అటవీ ప్రాంతం, పటాన్‌చెరు ఇక్రిసాట్ చెరువులను సందర్శించారు. ఆదివారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం పురస్కరించుకొని పటాన్‌చెరులో జరిగిన కార్యక్ర మంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. వన్యప్రాణులు అంతరి ంచిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మనమందరం వాటి పరిరక్షణ కోసం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ 4,343 ఎకరాల్లో వుందని.. ఈ అటవీ ప్రాంతాన్ని సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. దీని ద్వారా వన్య ప్రాణులను మనం కాపాడుకోవచ్చని, వాటి అవాసాలను పరిరక్షిస్తే, అవి మనుగడ సాగించగలుగుతాయన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ తెలిపిన లెక్కల ప్రకారం సుమారు 10 నుంచి 15 ఎలుగుబంట్లు, 10 చిరుతపులులు, అడవి కుక్కలు, 20వేల నెమళ్లు, సుమారు 1,500 జింకలు ఈ అటవీ ప్రాంతంలో వున్నాయని, అలాగే ఇప్పటి వరకు ఒక సంస్థ అంచనా ప్రకారం తెలంగాణాలో సుమారు 444 రకాల పక్షి జాతులు ఉన్నాయన్నారు. వాటిల్లో దేశాలు దాటుతూ ప్రయాణించే అత్యంత అరుదైన పక్షులు అమీన్పూర్, ఇక్రిసాట్ చెరువులకు ఏటా వలస వస్తుంటాయని, ఫ్లెమింగో, ఎగ్రేట్స్, హెరాన్స్, కార్మొ రెంట్స్, కింగ్ ఫిషర్స్, రివర్ టర్న్స్ లాంటి 170 రకాల పక్షి జాతులను మనం ఇక్కడ చూడొచ్చన్నారు. పటాన్‌చెరు నియో జకవర్గం రియల్ ఎస్టేట్, ఫార్మా రంగాల్లో తనదైన ముద్ర వేస్తూ గణనీయ ప్రగతిని సాధించిందని, పట్టణీకరణ శరవేగంగా సాగుతున్న తరుణంలో మనం అడవులను కాపా డుకుంటూ వన్య ప్రాణులను సంరక్షించడం తోనే భవిష్యత్తు తరాలకు మనమిచ్చే గొప్ప సంపద అందమైన ప్రకృతి మాత్రమేనన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, పరిశ్రమల యజమానులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పుణ్య ప్రాణుల సంరక్షణలో ఒక్కతాటి మీదకు రావాల్సిన అవసరం వుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ.. వన్య ప్రాణులను కాపాడుకునేలా ప్రభుత్వ పరంగానూ పాలసీలు వచ్చేలా చొరవ చూపాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో పక్షులు, జంతువులని కేవలం 'జూ'లలోనే చూడాల్సిన పరిస్థితి తలెత్తుతుందన్నారు. అటవీ ప్రాంతాలను, నీటి వనరులను సంరక్షించి.. వన్య ప్రాణులను కాపాడుకునేలా మన మందరం భాగస్వామ్యులం అవుదామని పిలుపునిచ్చారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ

హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియా డారు. ప్రభుత్వంతో కలిసి సామాజిక సేవా కార్యక్రమాల్లో సభ్యులు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డీఎంహెచ్వో గాయత్రీ దేవి, డీసీహెచ్ఎస సంగారెడ్డి, ఆర్డిఓ పాండు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్పర్సన్, (పల్స్ పోలియో ప్రోగ్రాం) ఆకుల రాంబాబు, లయన్స్ క్లబ్ సభ్యులు పద్మనాభ రెడ్డి, సురేందర్ గౌడ్, రంగ సురేష్, జగన్మోహన్ రెడ్డి, అల్లే శ్రీకాంత్,పి. సంతోష్, చంద్రశేఖర్ (రాజు), తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఐదేండ్లు ఉచిత బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే ఐదు సంవత్సరాల వరకు బిజెపి ప్రభుత్వం ఉచిత బియ్యాన్ని అందిస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ సీనియర్ నాయకులు తుమ్ శ్రీధర్ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో రేషన్ బియ్యం దుకాణంలో ఆయన బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనవరి నెల 2024 నుంచి వచ్చే ఐదు సంవత్సరాలు 2028వ సంవత్సరం వరకు అందిస్తామన్నారు. ప్రతి పేదవాడి కుటుంబానికి పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ లబ్ధిదారులకు 35 కేజీల ఉచిత బియ్యం, అందిస్తుందన్నారు. ప్రాధాన్యత గల గృహ రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల ఉచిత బియ్యాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ప్రతి పేదింటి ఇంట్లో కుటుంబమంతా కూడా కడుపునిండా పౌష్టికాహారం అందించడానికి కేంద్ర ప్రభుత్వం మన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందిస్తుం దన్నారు. ఇది మోడీ ప్రభుత్వం గ్యారెంటీ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కుటుంబం కూడా కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ, మోడీ ప్రభుత్వాన్ని బలపరచాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సాధనకు ఉద్యమించాలి

- ఏప్రిల్ నెలలో అంబేద్కర్-పూలే జనజాతరలు
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులుగా మాణిక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి. అశోక్ ఎన్నిక

నవతెలంగాణ-సంగారెడ్డి



దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సాధన కోసం ఉద్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు. అలాగే ఏప్రిల్ నెలలో చేపట్టనున్న అంబేద్కర్ - పూలే జనజాతరలను జయప్రదం చేయాలనా న్నరు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులుగా అతిమేల మాణిక్, కార్యదర్శిగా పి.అశోక్ ఎన్నికయ్యారు. జిల్లా ఆఫీస్ బేరర్స్‌లోకి ఉపాధ్యక్షులుగా సంతోష్, సహాయ కార్యదర్శిగా దాస్, మల్లేశం, వివిధ మండలాల నుంచి జిల్లా కమిటీ సభ్యులను కూడా నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపి ప్రభుత్వం ఏర్పడ్డ నుంచి దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మహిళల పైన బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నా.. ప్రధానమంత్రి మోడీకి మాత్రం పట్టడం లేదన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నదని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ. ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. భారత రాజ్యాంగం మార్చాలనే కుట్రలను తిప్పి కొట్టాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఏప్రిల్ నెలలో మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్ అంబెద్కర్ వంటి మహనీయుల ఆశయాలు ప్రజల్లోకి వెళ్లేందుకు కరపత్ర ప్రచారం, మోటార్ సైకిల్‌ల ర్యాలీలు నిర్వహించాలని, పూలే - అంబేద్కర్ జనజాతర కార్యక్రమాలను అన్ని తరగతులు జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.అశోక్, ఉపాధ్యక్షులు యువ న్యాయవాది శుభాష్, మద్దూరి శివకుమార్, సంతోష్, సహాయ కార్య దర్శులు ప్రవీణ్, మల్లేశం,దాస్,జిల్లా కమిటీ సభ్యులు దత్తు చంద్రశేఖర్ గంగారం, మోసప్ప, కృష్ణ శ్రీనివాస్, వెంకటేష్, నరేష్ శేఖర్ జయరాం, బాబురావు, అరుణ్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టుదలతో పట్టేశారు..

కష్టపడి చదివి గురుకులంలో ఉద్యోగాలు సాధించిన పేదింటి యువకులు..

లక్ష్యాన్ని నిర్దేంశించుకుని కష్టపడుతున్నప్పుడు ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనుదిరగకుండా ముందుకు సాగినప్పుడే విజయం మన బానిసవుతుందని ఎంతోమంది ఇప్పటికే నిరూపించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని ఎందరో తమ స్వీయ విజయాలతో సమాజాన్ని చైతన్యం చేశారు. ఇటీవలే గురుకులాల్లో ఉద్యోగాలు సాధించి నారాయణఖేడ్‌కు చెందిన యువత కూడా ఎందరికో ఆదర్శంగా నిలిచింది. కష్టపడి లక్ష్యాన్ని సాధించిన వారి అనుభవాలు.. వారి మాటల్లోనే....

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

డబ్బుల్లేక పస్తులున్నా : బార్దే విట్టల్



సిర్గాపూర్ మండలంలోని కడపల గ్రామం మాది. మాకు కనీసం సెంటు భూమి కూడా లేదు. చాలా నిరుపేద కుటుంబం. నేను నల్లవాగు గురుకులంలో చదువు కున్నాను. డిగ్రీ బీఎస్సీ, బీఎడ్ చేశాను. డబ్బు లేక చాలా ఇబ్బందులు పడ్డా ను.. ఒక్కోసారి పస్తులు కూడా ఉన్నాను. 10 ఏండ్ల పాటు చాలీచాలని జీతంతో ప్రయివేటు స్కూల్లో పనిచేశాను. ఎలాగైనా జాబ్ కొట్టాలని నిర్ణయిం చుకున్నా. కోచింగ్ లేకుండానే ఉదయం రెండు గంటలు, సాయంత్రం మూడు గంటలు ఒక ప్రణాళిక బద్ధంగా చదివాను. మొన్నటి ఫలితాల్లో టీజీటీ ఫిజికల్ సైన్స్ జాబ్ సాధించాను. నా తల్లిదండ్రులకు ఆసరాగా నిలవబోతున్న ందుకు సంతోషంగా ఉన్నది.

వ్యవసాయం చేస్తూ చదువుకున్నా : నర్సింలు



నారాయణఖేడ్ మండలంలోని కమలాపూర్ గ్రామం మాది. వ్యవసాయ కుటుంబంతో కావడంతో.. ఓ పక్క వ్యవసాయం చేస్తూనే మరోపక్క చదువు కొనసాగించాను. నారాయణఖేడ్ గురుకులంలో చదివాను. తర్వాత నాలుగు డిగ్రీలు పట్టాలు పొందాను. ప్రవేట్ స్కూల్‌లో ప్రధాన ఉపాధ్యాయుడిగా కూడా పనిచేశాను. ప్రణాళిక బద్ధంగా ప్రతీరోజు నాలుగు గంటలు చదివాను. టీజీటీ ఇంగ్లీష్ ఉద్యోగాన్ని సంపాదించాను. గురుకులంలో చదివి గురుకులంలోనే జాబ్ రావడం సంతోషంగా ఉంది.

కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే : రాజ్‌కుమార్



మాది నారాయణఖేడ్ మండలంలోని అబ్బెంద గ్రామం. నా తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిం చేవాడు. అయితే డిగ్రీలు చదివినా జాబ్ రాకపోవడంతో.. సొంతంగా ఓ స్కూల్ పెట్టి పిల్లలకు పాఠాలు భోదించేవాడిని. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలకు వరకు పాఠశాలల్లోనే ఉండేవాడిని. అయితే నా పనికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉదయం 4 గంటల నుంచి 6 గంటల వరకు అలాగే సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు కష్టపడి చదువుకున్నాను. ఇటీవలే ప్రకటించిన ఫలితాల్లో టీజీటీ హిందీ టీచర్‌గా జాబ్ సాధించాను. ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నది.

అన్న సపోర్ట్‌తో జాబ్ కొట్టా : సంతోష్



మాది కంగ్టి మండలంలోని భీమ్రా గ్రామం. మా నాన్న గ్రామ పంచాయతీ కార్మికుడు, అమ్మ ఆశ వర్కర్. నాకు ప్రతీ విషయంలో మా అన్ననే తోడుండే వాడు. దాంతో ఏడాది పాటు టైం టేబుల్ వేసుకుని చదివాను. గతంలో డీఎల్‌పీడీ కూడా సెలెక్ట్ అయ్యా ను. అయితే అదే సమయంలో నా భార్యకు డెలివరీ ఉండడంతో ఇంటర్వ్యూకు వెళ్లలేదు. దాంతో ఉద్యోగం రాలేదు. కానీ ఇప్పుడు పీడీ ఉద్యోగం వచ్చింది. మా అన్న సపోర్ట్‌తోనే ఈ జాబ్ సంపాదించాను. నాకు సపోర్ట్ చేసిన తల్లిదండ్రులకు, మా అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు.



చోరీకి పాల్పడిన నిందితులు రిమాండ్‌కు..

నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల కేంద్రంలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా గజ్వేల్ మెజిస్ట్రేట్ తీర్పు మేరకు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని రాయపోలు ఎస్సై రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయపోల్ మండల కేంద్రంలో రాత్రిపూట ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇండ్ల తాళాలు పగలగొట్టి బీరువాలో నుంచి 50 తులాల వెండి, రూ.60 వేలు దొంగతనం చేసిన నిందితులను ఆదివారం రాయపోల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుండి 50 తులాల వెండి, రూ.32 వేలు స్వాధీనం చేసుకున్నారు.

అంత్యక్రియల కోసం కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఇతర రాష్ట్రం నుంచి పొట్టకూటికోసం వలస వచ్చిబొల్లారంలో నివాసముంటున్న అభిమన్యు(25) అనే యువకుడు యాసిడ్ తాగి మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులు బీహార్‌లో ఉండటం వల్ల.. ఇక్కడి కాలనీ వాసులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి విషయాన్ని వివరించారు. వెంటనే స్పందించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన సొంత డబ్బుతో కుట ంబ సభ్యుడిగా దగ్గరుండి అంత్యక్రియలు జరి పిం చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. ఏ చిన్న ఆపద వచ్చిన వెంటనే ఆదుకుం టున్నారని.. ఓ కుటుంబ సభ్యుడిగా అండగా నిలస్తున్నారని ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశా రు. అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది ఉంటే తాను అక్కడ ఉంటానన్నారు. ఏ ఆపద వచ్చిన వెంటనే తనను తెలియజేయాలన్నారు.

మాణిక్ ప్రభు ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని గడి ప్రాంతంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంగమేశ్వర మాణిక్ ప్రభు ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేయ మాట్లాడు తూ.. జహీరాబాద్ సర్వమతాలకు నిల యంగా ఉందని.. ఈ విధానాన్ని నిరంత రంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకళ్ సుభాష్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, సీనియర్ నాయకులు వైజ్యనాథ్, కషినాత్, రంగా అరుణ్, పాండు యాదవ్, పవన్ యాదవ్, ముఖ్య నాయకులు భక్తులు పాల్గొన్నారు.



గాయపడిన పడిన వ్యక్తికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీహార్‌కు చెందిన రాంజీ అనే వ్యక్తి బతుకుదెరువు కోసం కుటుంబంతో సహా వలస వచ్చి బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైస్సార్ కాలనీలో నివసిస్తున్నాడు. అతడి భార్య వికలాంగులురాలు. రాంజీ కష్టపడితే కానీ వాళ్ళ పూటగడవదు. అయితే శుక్రవారం రాత్రి రాంజీ బైక్ ప్రమాదానికి గురై గాయపడ్డాడు. దాంతో అతడి చికిత్స కోసం రూ.80,000 అవసరమయ్యాయి. ఈ విషయం తెల్సుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాంజీకి రూ.5000 ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. వైద్య ఖర్చులకు ఇంకా డబ్బులు అవసరం వుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సహకరించి తమకు తోచినంత సహాయం చేయాలని కోరారు. సాయం చేయాలనుకునే వారు 7032294413కు ఫోన్ పే చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, కమిటీ సభ్యులు రాజు తదితరులు ఉన్నారు.

జహీరాబాద్ రూరల్ నూతన సీఐగా నహిమొద్దిన్



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ రూరల్ నూతన సీఐగా నహిమొద్దిన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇటీవలే ఒక్కడ బాధ్యతలు స్వీకరించిన సీఐ నవీన్ కుమార్‌ను కొద్దిరోజుల్లోనే పోలీస్ ఉన్నతాధికారులు బదిలీ చేశారు. దాంతో బొల్లారం పట్టణం నుంచి నహిమొద్దిన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

శ్రీశైలంకు టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే భక్తులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. శ్రీశైలం వెళ్లే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏసీ బస్సులను ఈనెల రెండో తారీకు నుంచి బీహెచ్ఈఎల్, రామచంద్రపురం నుంచి నడుపుతున్నట్టు బెల్ డిపో మేనేజర్ సుధాకర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. బెల్ డిపో నుండి ఉదయం 5 గంటలకు ఒకటి, 9గంటలకు ఒకటి నడుస్తున్నట్టు చెప్పారు. శ్రీశైలం వెళ్లాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాజీ కాంపౌండర్ జానీమియా మృతి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో కాంపౌండర్‌గా సుదీర్ఘ సేవలందించిన మహమ్మద్ జానీమియా(80) ఆదివారం సాయంత్రం తన స్వగృహంలో కన్నుమూశారు. జానీమియా మృతి వార్త తెలుసుకున్న వివిధ సంఘాల నాయకులు కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యులుగా సేవలందించిన వైద్యులు భారీ సంఖ్యలో పట్టణంలోని ఆయన స్వగృహానికి చేరుకొని నివాళ్లర్పించారు.



శ్రీశైలం దేవస్థానానికి బయలుదేరిన శివ స్వాములు

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన శివ స్వాములు ఆదివారం శ్రీశైలం దేవస్థానానికి బయలుదేరారు. గత 45 రోజులుగా నియమనిష్టలతో శివ దీక్షలు పూని పూజా కార్యక్రమాలు కొనసాగించారు. కుప్పానగర్, జీర్లపల్లి గ్రామంలో పలువురు శివమాల వేసుకుని 45 రోజుల పాటు నిత్యం ఉదయం, రాత్రి పూజలు చేసి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దీక్ష ముగించడానికి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవాలయానికి తరలి వెళ్లారు. శివదీక్ష నియమాలలో భాగంగా ఆదివారం నాడు భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. కుప్పానగర్‌లోని గుబ్బడి సంగమేశ్వరుని దేవాలయం, జీర్లపల్లి లోని శంభు మహాదేవ ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో సురేష్ గురుస్వామి, రేవణయ్య స్వామి, శివపంచాక్షరి, రాజ్ కుమార్, నరేష్, శివాజీ, రాములు, చింటు, జితేష్ శివస్వాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



జిన్నారం : మండల పరిధిలోని మాదారం గ్రామం నుంచి మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం శివస్వాముల శ్రీశైలం యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాదారం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్, శివ స్వాములు గణేష్, బల్వీర్ సింగ్, రమేష్ బృందం పాల్గొన్నారు

అంగడిరోజు పెద్ద వాహనాలతో ఇబ్బందులు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ ప్రధాన రహదారి నుంచి ఊరి చివరి వరకు ప్రతీ ఆదివారం కూరగాయల మార్కెట్ జరుగుతుంది. అయితే మార్కెట్ రోజున జేసీబీ ల్లాంటి పెద్ద వాహనాలు ఆ దారి గుండా వెళ్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. కాబట్టి మార్కెట్ రోజు అలాంటి పెద్ద వాహనాలు ఈ దారిగుండా రాకుండా పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని గ్రామ సెక్రటరీ సంగీతంను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్షపతి కోరారు. అంతేకాకుండా ఈ సమస్యను వెంటనే గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ గంగాభవాని దృష్టికి వెళ్లి పరిష్కరించాలన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి చక్కటి స్పందన లభించింది. తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ఐదేండ్ల లోపు ఉన్న పిల్లలను తీసుకువచ్చి చుక్కలు వేయించారు. పలు చోట్ల మంత్రి, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చోట్ల పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కల పంపిణీలో జాప్యం..

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలియ ఓ చుక్కల పంపిణీలో జాప్యం జరగడంతో మండలంలోని పలు సెంటర్లలో ప్రజలు పడిగాపులు కాపులు కాచారు. మండ లంలోని ఇంద్రేశం, రామేశ్వరం బండ, పటేల్ గూడ, కిష్టారెడ్డిపేటతో పాటు పలు పల్స్ పోలియో కేంద్రాల్లో పల్స్ పోలియో పంపిణీ తీవ్ర జాప్యం జరిగింది. ఉదయం 11 గంటలలోపే పల్స్ పోలియో అయిపోవడంతో దాదాపు మూడుగంటలు చిన్నారుల తల్లిదండ్రులు కేంద్రాల వద్ద పడి కాపులు కాయాల్సి వచ్చింది. ఎండలో పలు కేంద్రాల చుట్టూ తిరిగి అసహనానికి గురయ్యారు. సమయానికి చిన్నారులకు చుక్కలు వేయటంలోఅధికారులుతీవ్రనిర్లక్ష్యంవహించారని మండిపడ్డారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఖేడ్ పట్టణంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేండ్లలోపు పిల్లలకు రెండు చుక్కలు వేయిద్దాం.. పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని పిలుపునిచ్చారు. తన సొంత మనుమరాలు అద్విక‌రెడ్డికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని.. పిల్లలకు చుక్కలు వేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీల్లో పోలియో చుక్కల మందు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నరసింహ గౌడ్, బీఆర్ఎస్అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, బాలమని బాలరాజు, కవిత శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, నవనీత జగదీష్, బిజిలి రాజు, మాధవరెడ్డి, రాజేశ్వరి, మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్, కోఆప్షన్‌సభ్యులురాములు, యునుస్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : మున్సిపాల్టీ పరిధిలో గల పాత మున్సిపాల్టీ భవనం దగ్గర నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యాక్రమాన్ని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. 'రెండు చుక్కలు' చిన్నారుల భవిష్యత్తుకిచ్చే భరోసా అని.. కాబట్టి 0-5 ఏండ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రైమరి హెల్త్ సెంటర్ డాక్టర్ రాధిక, పంమేష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, ఎంఎన్ఎంలు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నేత, మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదేండ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజాన్ని కలిసికట్టుగా నిర్మిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ వి. నిహారిక-వరప్రసాద్‌రెడ్డి పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేండ్లలోపు ఉన్న పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలాని తల్లిదండ్రులకు సూచించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో వి.ప్రత్యుష రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, కాలనీ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ జహీరాబాద్ ఆధ్వర్యంలో సెంట్‌మేరీస్ కాలేజీ యూసేఫగూడ హైద్రాబాద్, జర్నలిజం, మాస్ కమ్యూనేషన్ ఫైనలయర్ చదువుతున్న విద్యార్థులు శ్రీవేద అసిస్టెంట్ ప్రొఫెసర్ కలసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంగ్రామ్ పాటిల్ ప్రెసిడెంట్, సి.వెంకటేశం సెక్రటరీ, బి. సంగమేశ్వర్, ఎం.సిద్దన్న, ఎస్. లాల్ రెడ్డి, టి.రఘునందన్ రెడ్డి, డాక్టర్ చంద్ర శేఖర్, వైద్యశాల సిబ్బంది పల్స్ పోలియో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి: మండల కేంద్రమైన మునిపల్లితోపాటు ఖమ్మంపల్లి, మేళాసంఘం, బుదేరా, కంకోల్, అంతరం తదితర గ్రామాల్లో పోలియో చుక్కలను వేసే కార్యక్రమాన్ని వైద్యాధికారులతో కలిసి జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేండ్లలోపు చిన్నపిల్లలకు పోలియో చుక్కలను తప్పక వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతన సాయికుమార్, వైద్య సిబ్బంది మొగులయ్య , నాయకులు మ్యాతరి మొగులయ్య, యాదయ్య గౌడ్, తుడుం సుభాష్, నాయకోటి ఉమాకాంత్, ఏక్బాల్, బుర్ర సురేష్ , మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సెంటర్లలో 0-5 ఏండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కానుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రతిష్ఠ, డాక్టర్ మానస మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్, ఎంపీహెచ్ఇవో దుశస్స రావు, స్టాఫ్ నర్స్ స్వర్ణలత, ఫార్మసిస్ట్ ఉమా, శంకర్, సూపర్వైజర్ రాజమణి, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండలంలోని ఊరు వాడల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులకు చుక్కల మందు వేశారు. మండలంలో 34 గ్రామాలు ఉండగా 39 పల్స్ పోలియో కేంద్రాలు, ఒక మొబైల్ టీమును, రెండు ట్రానిస్టులు ఏర్పాటు చేసి పిల్లలకు చుక్కల మందు పంపిణీ చేశారు. ఉదయం మొదలుకొని సాయంత్రం 6 గంటల వరకు వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 0-5 ఏండ్లు గల 3 వేలకు పైగా చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు స్థానిక డాక్టర్ రమ్య వెల్లడించారు.

జిన్నారం : మండలంలోని వివిధ గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, ఎంపీపీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్, డాక్టర్ నిహారిక, జిన్నారం ఎంపీటీసీ-1 లావణ్య నరేష్, ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, రవి, బాల్ రెడ్డి, ప్రవీణ్, వివిధ పార్టీల నాయకులు, ఆరోగ్య ఉప కేంద్రం, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడి ప్రతినిధులు పాల్గొన్నారు.

పుల్కల్ : ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదేండ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కల మందులను వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రెండు చుక్కల మందు జీవితాన్నే మారుస్తుందన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. చిన్నారుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తీసుకువచ్చి పిల్లలకు రెండు చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమాల్లో వైద్య అధికారులు, ప్రత్యేక అధికారులు, పలు గ్రామాల ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సౌకర్యాలతో తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం

- రూ.10 కోట్లతో నూతన భవన నిర్మాణం
- అతి త్వరలో ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న సమున్నత లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మున్సిపాల్టీలను ఏర్పాటు చేశారని.. అందుకు అనుగుణంగా ప్రతి మున్సిపల్ పరిధిలో ఆధునిక సౌకర్యాలతో మున్సిపల్ కార్యాలయం భవనాలు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మిస్తున్నామని.. అతి త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఆదివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి తో కలిసి భవ నాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను లక్ష్యం వైపు నడిపించడమే కృష్ణవేణి లక్ష్యం

- ఆ విద్యాసంస్థల చైర్మెన్ రాజు సంగాని
- ఘనంగా పాఠశాల విద్యార్థుల వీడ్కోలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామీణ ప్రాంత విద్యార్థులను రేపటి భావి భారత పౌరులుగా లక్ష్యం వైపు నడిపించడమే కృష్ణవేణి విద్యా సంస్థల ధ్యేయమని కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మెన్ రాజు సంగాని అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని సీతారామపురం కాలనీలో గల కృష్ణవేణి టాలెంట్ పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఘనం గా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 10 విద్యా ర్థులకు ఇచ్చిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ఆడి పాడీ సందడి చేశారు. ఈ సమావేశానికి కృష్ణవేణి టాలెంట్ విద్యా





సంస్థల చైర్మెన్ రాజు సంగాని పాల్గొని మాట్లాడుతూ.. మంచి పనులకు పునాది క్రమశిక్షణ అని, అది తమ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు ద్వారా లభిస్తుందన్నారు. గమ్యం అనేది ఒక అవకాశం కాదని ఎన్నుకోవాల్సిన లక్ష్యం అని వివరించారు. కరస్పాండెంట్. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ.. గత 13 ఏండ్లుగా తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని.. దానికి గతేడాది 10 ఫలితాలే నిదర్శనమన్నారు. మండలంలోనే పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో కృష్ణవేణిని అగ్రస్థానంలో నిలుపుతున్న తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి రూ.2లక్షల సాయం



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని దిడ్గి గ్రామం వద్ద బైక్‌పై వెళ్తున్న సొన్నాయిల ప్రశాంత్, అతని భార్య ఇద్దరు కూతర్లను ఇటీవలే కర్ణాటకకు చెందిన బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెల్సుకున్న ఉజ్వల్‌రెడ్డి(జహీరాబాద్ పార్లమెంట్), గొల్ల భాస్కర్‌లు వెంటనే స్పందించి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి వారి పరిస్థితిని అడిగి తెల్సుకున్నారు. ఆపరేషన్‌కు అయ్యే ఖర్చుల వివరాలు తెల్సుకుని.. తక్షణ సాయం కింద రూ.2లక్షలను ఉజ్వల్‌రెడ్డి అందించారు. మరో మూడు లక్షలు త్వరలోనే అందజేస్తామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఉజ్వల్ రెడ్డి వైద్యులకు సూచించారు. కాగా ఉజ్వల్‌రెడ్డి చేసిన సాయానికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల భాస్కర్, అశ్విన్ పాటిల్, మిర్జాపూర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విజయ్‌బాబును సస్పెండ్ చేయకపోతే 'ఛలో సీడీఎంఏ'



నవతెలంగాణ-సంగారెడ్డి

అధికారులందరూ విజయ్‌బాబుకు తొత్తుగా మారారు అని.. విజయబాబుని ఉద్యోగం నుంచి తొలగించకపోతే ఛలో సీడీఎంఏ ఆఫీస్ చేపడుతామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి హెచ్చరించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపల్‌లో అనేక ఏండ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను సానిటరీ అదనపు ఇన్‌స్పెక్టర్ విజయ్‌బాబు అక్రమంగా తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకొని.. వారి దగ్గర నుంచి లక్షల నుంచి రెండు లక్షల వరకు లంచాలు తీసుకున్నాడని ఆరోపించారు. కార్మికుడిని మున్సిపల్‌లోకి తీసుకోవాలంటే మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం జరగాలని.. కానీ అలాంటి ఏ తీర్మాణం లేకుండానే తన ఇష్టారీతిన నచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చాడని ఆరోపించారు. తమ ఉద్యోగాలు తమకు ఇవ్వాలని కార్మికులు అడిగితే వారిని బెదిరింపులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విజయ్‌బాబును ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. లేని పక్షంలో సీఎండిఏ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సువర్ణ, యాదగిరి, మల్లేశం, సంగీత, రాజు, వీరేశం, విట్టల్, సురేందర్, దాసు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ లైన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ బందుకు అవార్డుల పంట పండింది. లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ బందు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు కంటి ఆపరేషన్లు నిర్వహించడం, మహిళలకు కుట్టు మిషన్లు నేర్పించడం తోపాటు ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇలాంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆదివారం హైదరాబాదులో జరిగిన రీసన్ కాన్ఫరెన్స్లో లైన్స్ క్లబ్‌కు 17 అవార్డులు వచ్చినట్లు లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు అధ్యక్షులు అశోక్ తెలిపారు. ఈ అవార్డులను రీజినల్ చైర్మన్ కే పుల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, మణికొండ రాఘవేంద్రరావు ,లైన్స్ క్లబ్ సెక్రటరీ కొండ శ్రీకాంత్ ,ట్రెజరర్ జైపాల్, మాజీ ప్రెసిడెంట్ బుచ్చేష్ యాదవ్, లైన్స్ క్లబ్ సభ్యులు కిష్టయ్య, నరేందర్, నర్సింగరావు, కిషోర్ గౌడ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
సోమవారం | 04 మార్చి 2024 | www.navatelangana.com

నంబర్ ప్లేట్ లేకుంటే వాహనం సీజ్

తూప్రాన్ ఎస్ఐ శివానందం

నవతెలంగాణ-మనోహరాబాద్



వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపవద్దని అలాంటి వాహనాలను సీజ్ చేయనున్నట్టు తూప్రాన్ ఎస్ఐ శివానందం హెచ్చరించారు. ఆదివారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో వాహనాల తనిఖీని చేపట్టారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేని యాభై వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ప్రతి ఒక్కరు వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

చిన్నారుల భవిషత్‌కు రెండు చుక్కల మందును వేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చంద్రపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందునాయక్‌తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టినట్లు మొత్తం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 75,000 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో టీకాలు వేసేందుకు నెల రోజుల నుంచి జిల్లా, మండల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాలు నిర్వహించి జిల్లాలో గల 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 157 సబ్ హెల్త్ సెంటర్స్ పరిధిలో 457 ప్రత్యేక టీకా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.



అలాగే 46 రూట్లలో 20 మొబైల్ టీమ్స్, ట్రాన్సిట్ పాయింట్స్ 20 ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి టీకా కేంద్రంలో వైద్య ఆరోగ్య, స్త్రీ, శిశు సంక్షేమశాఖకు సంబంధించిన నలుగురు సిబ్బంది ద్వారా టీకాలు వేస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనుల్లో ఉన్న కుటుంబాల పిల్లల కోసం ప్రత్యేక టీకా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లో మున్సిపల్ అధికారుల సహకారంతో పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రచారం నిర్వహించామన్నారు. దేశ స్థాయిలో ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మూలంగా గత పది సంవత్సరాలుగా దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదని చెప్పారు. హైరిస్క్ ఏరియాలలో ప్రతేకా బూత్ ద్వారా వాక్సిన్ వేయబడుతుందన్నారు. పోలియో టీకాలు అందించిన వెంటనే పిల్లలకు మార్కింగ్ చేస్తారని ఇలా చేయడం వల్ల ప్రతి ఒక్క పిల్లలు పోలియో టీకాలు వేసుకున్నారా లేదా అనేదాన్ని గుర్తించవచ్చని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ మాధురి మెడికల్ ఆఫీసర్ రఘువరన్ సంబంధిత మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఎంపీ అభ్యర్థిగా మద్దతివ్వాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలిని కోరిన బీరయ్య యాదవ్

నవతెలంగాణ-మెదక్



తెలంగాణా ఉద్యమ కారుడిగా విశేష సేవలందించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన తనకు మెదక్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు మద్దతు ఇవ్వాలని పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారుడు బీరయ్య యాదవ్ బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఇందుకు సంబందించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ 2001 నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ, తెలంగాణ భావజాల వ్యాప్తికోసం అహర్నిశలు శ్రమిస్తు, ఎన్నో లాఠీ దెబ్బలు, కేసులు అనుభవించిన సందర్భంగా జిల్లాలో బిసి నేతగా గుర్తింపు ఉండడంతో మెదక్ మాజీ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డిని ఆమె నివాసంలో కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతూ వినతి పత్రం ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో పద్మాదేవేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి మద్దతుగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని, ఇందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా యువత స్వచ్ఛభారత్

జీడిపల్లిలో నాల్గవ వారం స్వచ్ఛభారత్



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా యువత ప్రతి ఆదివారం గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. గ్రామంలో వీధులను ఊడుస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. తూప్రాన్ మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లోని మేకిన్ మల్కాపూర్ యువత ఆధ్వర్యంలో గత 403 వారాల పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ జాతీయ స్థాయిలో అవార్డును సొంతం చేసుకున్నారు. అలాంటి ఆదర్శ గ్రామం మల్కాపూర్‌ను ఆదర్శంగా తీసుకున్న మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలోని నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు గత 302 వారాల పాటు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నేచర్ ఐకాన్ యూత్‌ను ఆదర్శంగా తీసుకున్న జీడిపల్లి యువత గత నాలుగు వారాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆదివారం గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద చీపుర్లతో ఊడ్చి వీధులను శుభ్రం చేశారు. గ్రామంలో యువతకు గ్రామ కార్యదర్శి సత్యనారాయణతో పాటు గ్రామ స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తిల ప్రోత్సాహంతో యువత ముందుకు వెలుతున్నట్టు యువత తెలిపారు.

సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి



నవతెలంగాణ- కొల్చారం

సార్వత్రిక విద్యను అభ్యాసకులు సద్వినియోగం చేసుకొని, రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ తరగతులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అభ్యాసకుడు తరగతులకు తప్పకుండా హాజరుకావాలని కోరారు. అలాగే ఉపాధ్యాయుల సూచనలను పాటించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ ఇంచార్జ్ ర్యావ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్ చారి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం రెండు చుక్కలు

ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్

నవతలెంగాణ-మనోహరాబాద్



పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఐదు సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలను వేయించాలని జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్ సూచించారు. ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్‌లలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేణుకుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. అప్పుడే పుట్టిన పిల్ల నుంచి ఐదు సంవత్సరాలు వరకు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్‌తో పాటు ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నవీన్ గుప్తా ఆర్థిక సాయం



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పోతుల గూడ గ్రామానికి చెందిన కొల్లిచెలిమే లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆదివారం తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి రూ.5వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద ప్రవీణ్, ఆగమయ్య, గద్దె నర్సింలు తదితరులు ఉన్నారు.

జీరో కరెంటు బిల్లు చారిత్రాత్మకం

త్వరలోనే రైతులకు రుణమాఫీ,

కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం, చేతగాని ప్రభుత్వం కాదు

సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ- చిలిపిచేడ్



200 యూనిట్ల వరకు జీరో కరెంటు బిల్లు ఇవ్వడం చారిత్రాత్మకమని, త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం చిలిపిచెడు మండలానికి విచ్చేసిన ఆయన 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ గృహ అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో బిల్లుతో ప్రతి కుటుంబానికి విద్యుత్ అవసరం తీరుతుందని ప్రతి కుటుంబానికి కరెంటు అందుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు అమలు పరచడం సంతోషకరమన్నారు. అంతేకాకుండా 6 గ్యారంటీల అమలు దిశగా ప్రభుత్వం ముందుకు పోవడం గర్వపడుతున్నామన్నారు. గత పాలకులు ఇచ్చిన హామీలను పదేళ్ల అధికారంలో ఉండి కూడా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా గాలికి వదిలేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. గొర్రెలు, బర్రెలు, చేపల చెరువులు అనుకుంటూ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లాల్ బహదూర్ స్టేడియంలో ప్రమాణస్వీకారం అనంతరం నిరుద్యోగులకు ఉద్యోగ నియమాక పత్రాలు అందజేసి గొప్ప మనసు చాటుకున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. అంతేకాకుండా ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు వేసి కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, చిట్కుల్ ఎంపిటిసి సుభాష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, తారా విష్ణువర్ధన్ రెడ్డి, కొన్యాల యాదగిరి, శంకర్ రెడ్డి, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ చిందం సబితా రవీందర్, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డిలు వైద్య సిబ్బందితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రతి గ్రామంలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం తప్పిపోయిన వారికి సోమవారం, మంగళవారం ప్రతి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ చుట్టూ పక్కల వారికి కూడా పోలియో చుక్కలు వేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ప్రభుత్వ వైద్యాధికారి డా వై. రవికుమార్, తహసిల్దార్ షేక్ కరీం, వైస్ ఎంపిపి సుజాత శంకర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, ఎంపీటీసీలు ఆకుల సుజాత గౌడ్, సత్యనారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్, పార్టీ పట్టణ కార్యదర్శి భూపతి రాజు, ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-టేక్మాల్



రెండు చుక్కల పోలియో మందు చిన్నారుల అంగవైకల్యాన్ని దూరం చేస్తుందని ఎంపీపీ చింత స్వప్న రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన టేక్మాల్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. భారతదేశంలో పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం కోసం మనమందరం కృషి చేయాలన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట



నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. నిజాంపేట గ్రామ ఎంపిటిసి లహరి కృష్ణారెడ్డి చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల చిన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారుతి నసీరుద్దీన్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ పప్పుల కృష్ణారెడ్డి, ఏఎన్ఎం బాలమణి ఆశా వర్కర్ బండారి లక్ష్మి, కోమ్మాట బాలమణి, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-కౌల్చారం



ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వివిధ వ్యాధులు దరిచేరకుండా ఉండేందుకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ కోరబోయిన మంజుల అన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బందితో కలిసి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. మార్చి 3 నుంచి 6 వరకు జరిగే పల్స్‌పోలియోలో తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు వయస్సుగల పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని కోరారు. పల్స్ పోలియో చుక్కలను వేయించడం వల్ల పిల్లలకు వివిధ వ్యాధులు దరిచేరకుండా చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతలకు బోనాలు





నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండల కేంద్రంలో ఆదివారం గ్రామ దేవతలకు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతలైన మహంకాళీ, పోచమ్మ, బొడ్రాయి, ఊరడమ్మలకు గ్రామ మహిళలు భక్తి శ్రద్ధల నడుమ బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఉత్సవాలకు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిలు హజరై గ్రామ దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి వారితో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, నాయకులు నరేన్‌రెడ్డి, మన్నె ధర్మేందర్, రమేష్‌గౌడ్, నర్సింగరావ్‌గౌడ్, కావేరిగారి భగవాన్‌రెడ్డి, లద్దిపీర్ల శ్రీనివాస్‌గౌడ్, కావేరిగారి వెంకటొరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రంగు గణేష్‌గౌడ్, పంపరి నాగేష్, మన్నె కళ్యాణ్, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్, షర్ఫోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శివరాత్రి మాసాన్ని పురస్కరించుకొని గ్రామ మహిళలు గ్రామంలోని ఆయా దేవతలకు ఆదివారం ఉదయం చలి బోనాల పండుగను ఎంతో పవిత్రంగా నిర్వహిస్తారు. ఈ పండగ రాబోయే పండుగలకు ఎంతో ప్రత్యేకత చూపిస్తుందని వారన్నారు. చలి బోనాల వల్ల గ్రామంలోని పోచమ్మ ఊరడమ్మ, ఉప్పలమ్మలకు బోనాలను సమర్పించి పూజలు చేసి నైవేద్యాలు పెట్టి అక్కడే ఆ నైవేద్యాలను ఆరగించి వారి వారి మొక్కులు తీర్చుకుంటారు. ఈ చలి బోనాల పండగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు. ఎల్లవ్వ వాణి, బాలరాజువ్వ, ప్రమీల, వినోద, లక్ష్మి, సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

సాయి తిరుమల రెస్టారెంట్ ను ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

ఆవుల రాజిరెడ్డిని సన్మానించిన తార విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని చిట్కుల్ శివారులో సాయి తిరుమల రెస్టారెంట్‌ను ఆదివారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. సాయి తిరుమల రెస్టారెంట్ యజమాని తారా విష్ణువర్ధన్ రెడ్డి ఆవుల రాజిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా నిలుస్తానని కార్యకర్తలు అధైర్య పడ వద్దన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి , ఉపాధ్యక్షుడు పండరి, విట్టల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, యాదగిరి, శంకర్ రెడ్డి, ఎంపీటీసి సుభాష్ రెడ్డి,మాజీ గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్



పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాధి రాకుండా ఉండేందుకు అంగవైకల్యం కలగకుండా ఉండేందుకుగాని ఈ పల్స్ పోలియో చుక్కలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాలు విజయవంతం చేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే సుంత లక్ష్మారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, కౌన్సిలర్ పంబల రామచందర్, నాయకులు సత్యం గౌడ్, బిక్షపతి, కుమ్మరి నాగేష్ ,ఆంజనేయులు గౌడ్, జ్ఞానేశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

హవేలి ఘనపూర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం

నవతెలంగాణ- హవేలీఘనపూర్



హవేలీ ఘనపూర్ మండలంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ నారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రయాణం చేసే తల్లిదండ్రులు పిల్లలకు అందుబాటులో బస్టాండ్‌లలో, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడి కార్యాలయాల్లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, ఏఎన్ఎం సావిత్రి, పంచాయతీ సెక్రెటరీలు అంగన్వాడి టీచర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలియోను తరిమికొడదాం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రారంభించారు. అప్పుడే పుట్టిన పిల్లవాని మొదలుకొని 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కోరారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు ప్రతి అంగన్వాడి నందు ప్రతి హాస్పిటల్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో బస్టాండ్‌లో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. డాక్టర్ రాహుల్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీరిగిరిపల్లి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ అంగవైకల్యం రాకుండా పోలియో తప్పనిసరిగా వేయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .శ్రీనివాసు, మాట్లాడుతూ డివిజన్లో జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలు 24,527 మంది మొత్తం బూతులు 1081 ట్రాన్సిట్ బూతులు బస్టాండ్లు 9 మొబైల్ టీవీలు 11 మొత్తం వ్యాక్సినేటర్స్ 724 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుప్తా, జెడ్పిటిసి మల్లేష్, మునిసిపల్ వైస్ చైర్మన్ జాకీర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, గజ్వేల్ డిస్టిక్ హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ సాయికుమార్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రజిని మేడం డాక్టర్ బల్వీర్ సింగ్ డాక్టర్ ప్రణయ్ రాజు డాక్టర్ శ్రీనివాస్.కాశీం సి హెచ్ ఓ రూట్ ఆఫీసర్ దేవసాని వాసుదేవ్, ఋతు ప్రమీల శ్రీలత రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఫిట్నెస్ గ్రూప్



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన వారు ఒక సమూహంగా ఏర్పాటు చేసి ఫిట్నెస్ గ్రూప్ అను నామకరణం చేసి ప్రతి రోజూ వాలీబాల్ ఆడుతూ, వ్యాయామం చేస్తూ, సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం గజ్వేల్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వాలీబాల్ కోర్టులో వాలీబాల్ క్రీడలో పాల్గొన్న ఫిట్నెస్ గ్రూప్ ఈ సందర్భంగా గజ్వేల్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని దాదాపు 30 మంది మిత్రులతో కలిసి ఫిట్నెస్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాలీబాల్ క్రీడతో పాటు వ్యాయామం చేస్తూ వివిధ సందర్భాల్లో సమాజ సేవలో తమవంతు పాత్ర పోషిస్తున్నామన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వం కలుగుతుందని ముఖ్యంగా విద్యార్థులు యువత క్రీడల మీద శ్రద్ధ చూపాలని ఈమధ్య చరవాణిలకు అంకితమవుతున్నారని వివిధ క్రీడల్లో రాణించి యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ గ్రూప్ సభ్యులు ఉపేందర్, గిరి, కన్న యాదవ్, లింగం, చంద్రం, రఘుపతి, దుర్గా,రాజు, హరి, కృష్ణ, శ్రీనివాస్, బాలు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన స్వర్గం నరేష్.



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణం లక్ష్మిప్రసన్న కాలనీకి చెందిన స్వర్గం నరేష్ ఏకకాలంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రశంసలు అందుకుంటున్నాడు. టీఆర్ఈఐ ఆర్బి నిర్వహించిన గురుకుల పరీక్షలో అతడు సత్తా చాటారు. గజ్వేల్‌కు చెందిన స్వర్గం రఘు, పద్మల కుమారుడు నరేష్. ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసి, సెట్ , టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత పొందారు. ప్రస్తుతం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సిద్దిపేటలో జంతుశాస్త్ర అతిథి అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం సంపాదించడం పట్ల హర్షం వ్యక్తం అవుతుండగా పలువురు అతడిని అభినందిస్తూ వర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగమే సంపాదించడం కష్టతరంగా మారిన ప్రస్తుత తరుణంలో ఎలాంటి కోచింగ్ లేకుండా ఒకవైపు విధులు నిర్వర్తిస్తునే మరో వైపు సొంత ప్రిపరేషన్ తో ఉద్యోగాలు సాధించినందున తల్లిదండ్రులు, మిత్రులు నరేష్ ను అభినందించారు.

క్రీడలలో గెలుపు ఓటములు సహజం



నవతెలంగాణ-మర్కుక్

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని మర్కుక్ మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్‌లు అన్నారు. ఆదివారం మండల్ స్పోర్ట్స్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో 15 రోజులుగా నిర్వహించిన మర్కుక్ మండల కెసిఆర్ మండక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ గంగాపూర్ మర్కుక్ టీంలు పోటీ పడగా గంగాపూర్ టీం విజయం సాధించింది. మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి టోర్నమెంట్‌కు ఫస్ట్ ప్లేస్ ప్రైజ్ మనీ రూ.11,111, ములుగు పీఏసీఎస్ బట్టు అంజిరెడ్డి, సెకండ్ ప్లేస్ ప్రైజ్ మనీ రూ.5,555 బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, క్రికెట్ టోర్నమెంట్ షీల్డ్ మెమోంటోస్‌కు రూ.5,555 లు మంగమ్మ రామచంద్రం యాదవ్, షీల్డ్ మెమోంటోలకు రూ5,555లు, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ అందజేశారు. స్పోర్ట్స్ క్లబ్‌కు పూర్తి సహకారాలు అందించినందుకు మండల స్పోర్ట్స్ క్లబ్ కమిటీ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ కమిటీ చైర్మన్ చెన్‌రాజ్ కృష్ణ, వైస్ చైర్మన్ బోయిని రవీందర్, ప్రధాన కార్యదర్శి ఐలిన్ యాదవ్, కోశాధికారి హరిబాబు, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శి మల్లేష్, సంతోష్,తదితరులున్నారు.

జీపీ కార్మికురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామపంచాయతీ కార్మికురాలు నీల కలవ్వ భర్త ఇస్తారి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. పేద కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకొని దశదిన కర్మ రోజు మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు కలవ్వను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి, నాయకులు వెంకట నర్సు, కనకయ్య, రవీందర్, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తున్నాం



డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని, అలాగే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న చారిత్రాత్మక పథకాలతో రాష్ట్ర భవిష్యత్తు బ్రహ్మాండంగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణ శివారులోని రేణుక ఎల్లమ్మ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవీ సంపూర్ణ ఆశీస్సులతో పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇప్పటికే దాదాపు పూర్తి చేయగా, త్వరలోనే పేదలకు రూ 5 లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం, రైతులకు పంట రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, రూ 500లకే గ్యాస్ సిలిండర్ అందజేత తదితర పథకాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. అయితే ఇంటి స్థలం లేని అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వమే వారికి ఇంటి స్థలంతో పాటు రూ 5 లక్షలు వెచ్చించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభిస్తుండగా, అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయడమే లక్ష్యమని అన్నారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అవినీతి, అక్రమాలతో భ్రష్టు పట్టించగా, దోచుకున్న ప్రజల డబ్బును కక్కిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టులో లుకలుకలు బయటపడగా, ఇందులో బాధ్యులైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు. అయితే మరమ్మత్తుల పేరిట రైతులను తప్పుదోవ పట్టించే విధంగా కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు వ్యవహరిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్దిపొందేందుకే వారి ఆరాటమని, కాగా వారి ఆటలు రాష్ట్రంలో ఇక చెల్లబోవని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నాయిని యాదగిరి, మద్దూరి మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, మొనగారి రాజు, రమేష్ గౌడ్, రాజు గౌడ్, సర్దార్ ఖాన్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు విజయవంతం



నవతెలంగాణ -గజ్వేల్ : కాంగ్రెస్ పార్టీఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విజయవంతం అయినట్లు మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా 200 ఉచిత కరెంటును అమలు చేయడం పేద ప్రజల కళ నెరవేరిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరువలో ఉన్నాయని త్వరలో ఇచ్చిన హామీలు నెరవేరుతాయని ఆయన తెలిపారు. అర్హత ఉండి ఈ స్కీమ్ వర్తించకుంటే మండల పరిషత్ ఆఫీసులో మళ్లీ దరఖాస్తు ఇవ్వాలని కోరారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మరింత దగ్గరగా అవుతున్నారని తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయ డంకా మోగిస్తుందన్నారు.

నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



నవతెలంగాణ-తొగుట

త్రిష మణికంఠ వివాహ రిసెప్షన్‌కు ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష-మణికంఠ వివాహం గత నెల 29వ తేదీన జరిగిన విషయం తెలిసిందే. రిసెప్షన్ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, జిల్లా నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి, భూస నిరంజన్ రెడ్డి, జీడి పల్లి స్వామి, నాగరాజు తదితరులు ఉన్నారు.

పోలియో చుక్కలు వేసిన వైద్య సిబ్బంది



నవతెలంగాణ-మర్కుక్

పోలియో నివారణ కోసం పల్స్ పోలియో చుక్కలను 5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని మర్కుక్ వైద్యాధికారి డా.దీపా అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పాముల పర్తిలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్,మర్కుక్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సాల లోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో రహిత సమాజం కోసం పోలియో చుక్కలు ఉపయోగ పడతాయన్నారు. మండల పరిధిలోని 16 గ్రామాలకుగాను 56 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. మండలంలో 5 సంవత్సరాల లోపు 1672 మంది ఉండగా1550 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేశామన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, సామాజిక కార్యకర్త బాలకృష్ణ గౌడ్, నాయకులు జితేంద్ రెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కిషోర్, డాక్టర్లు, ఏఎన్ఎం లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

చుక్కల మందుకు చక్కని స్పందన





నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని 23, 24 వ వార్డు లో మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి , వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌లు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం లేని అందమైన బాల్యం చిన్నారుల హక్కు అని, అది అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అని అన్నారు. 5 సం. లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నాయకులు పబోజి దయాకర్, పింజర అశోక్ కుమార్, ప్రసాద్, ఆర్పి లావణ్య అంగన్వాడి టీచర్ వనిత, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక

చిన్నారుల్లో కలిగే అంగవైకల్యాన్ని పోలియో చుక్కలతో నివారిద్దామని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామక్కపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీటీసీ సంగపు శోభ స్వామితో కలిసి ప్రారంభించారు. ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలను తప్పక వేయించాలని విజ్ఞప్తి చేశారు.రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా.హిమబిందు, అంగన్వాడీలు, ఆశాలు, పలువురు పాల్గొన్నారు.

చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు

చిన్నారుల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలను వేయించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు.అంగవైకల్యం కలగకుండా ఉండేందుకు అప్పుడే పుట్టిన బిడ్డల నుండి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలన్నారు.పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 12వ వార్డులో గల అంగన్వాడి కేంద్రంలో వార్డు కౌన్సిలర్ బట్టు యాదమ్మ ఎల్లంతో కలిసి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. అంగన్వాడి టీచర్లు,ఆశాలు,మెప్మా సిబ్బంది పలువురున్నారు.

ధర్మాజిపేటలో ..

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డు కార్యాలయంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని 7, 8, 9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి సంయుక్తంగా ప్రారంభించారు. ధర్మాజీపేట వార్డు పరిధిలోని ప్రజలు ఐదేళ్ల లోపు తమ చిన్నారులందరికీ తప్పకుండా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌పిలు, ఆశాలు, అంగన్వాడీలు పలువురు పాల్గొన్నారు.

దుంపలపల్లి వార్డు కార్యాలయంలో

దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డు కార్యాలయంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్‌తో కలిసి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్ ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది,అంగన్వాడీలు, ఆశాలు, ఆర్పీలు పలువురున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయిద్దాం మన పిల్లల భవిష్యత్తును ఆరోగ్యకరంగా మలుచుకుందామని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ జిల్లా హాస్పిటల్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేయు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటన్నారు. ఇది వస్తే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకరవుతున్నట్లు ఆయన తెలిపారు. కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోందన్నారు. ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుందన్నారు. దీన్ని రాకుండా చేయడానికి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజన్ని తయారుచేద్దామని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉచితంగా పల్స్ పోలియో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది వాల్యూటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పోలియోరహిత సమాజాన్ని నిర్మించుకుందామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తరాల లత, వైద్య బృందం, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, బోజురమ దేవి, వాలా సుప్రజా నవీన్ రావు ,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , ఐలేని శంకర్ రెడ్డి,యండి అయూబ్,, బొజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్

పోలియో నివారణ కోసం ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని దౌల్తాబాద్ ఎంపీపీ గంగాధర సంధ్య ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ఇందుప్రియల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10 బూతులు ఏర్పాటు చేసి నలభై మంది సిబ్బందితో 1335 చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందును వేయటం జరిగిందన్నారు. అదే మాదిరిగా దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 12 బూతులు ఏర్పాటు చేసి 20 మంది సిబ్బందితో సాయంత్రం వరకు సుమారుగా వెయ్యి మంది చిన్నారులకు వేయటం జరిగిందని ఆమె తెలిపారు . పోలియో రాకుండా ప్రభుత్వం ఉచితంగా వేసే చుక్కల మందులు ప్రతి ఒక్కరు తమ తమ పిల్లలకు వేసుకోవాలని ఆమె సూచించారు. ఆసుపత్రి సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజ్, డాక్టర్ కిరణ్ కుమార్ సిబ్బంది ప్రభాకర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు

నవ తెలంగాణ- రాయపోల్

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలని ప్రతి తల్లిదండ్రులు 0-5 సంవత్సరాల పిల్లలకి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చేందుకు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని సూచించారు. చిన్నారులకు పోలియో చుక్కలను వేయించడం ద్వారా వారిలో అంగవైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 1715 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారని సాయంత్రం వరకు 1630 మంది 95 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 15 బూతులు, 60 మంది ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిన చిన్నారులకు సోమ, మంగళ వారాలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఏఎన్ఎం మాధవి,స్టాఫ్ నర్స్ నీరజ, ప్రవీణ్, లింగం,అంగన్వాడీ టీచర్లు రేఖ, ఆగమ్మ, పద్మ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు యాదమ్మ,రజిత, భాగ్య, బిఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాస్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాన్గల్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైస్ ఎంపీ పీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో రహిత సమాజం నిర్మించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని రామవరం, గౌరవెల్లి గ్రామాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ మజ్జిక మొగిలి, రామవరం ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పోలియో చుక్కలను 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వేయించాలని అన్నారు. రెండు చుక్కలు నిండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల భాస్కర్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, రాజేశ్వరి, రేవతి, ఆశా కార్యకర్తలు స్వరూప, సంగీత, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూర్

చిన్నారుల నిండు జీవితానికి పోలియో చుక్కలు వేయించాలని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ అన్నారు. చిన్నకోడూరు మండలం చెర్లంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో వైద్య అధికారులు, ఆశ వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు చిన్నారులకు వేస్తున్న పోలియో చుక్కల కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జుయాదవ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటనీ, ఇది వస్తే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి కాళ్లు, చేతులూ వంకర అవుతాయని, కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపించి అవయవాలకు వైకల్యం సంభవిస్తుందని అన్నారు. ఇది అంటువ్యాధి కాదని, దీన్ని రాకుండా నివారించడానికి ఉన్న మార్గమే పోలియో చుక్కల మందు వేయడమని తెలిపారు. ఈ మందును పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ఒక రోజు ప్రభుత్వం ఉచితంగా వేస్తుందని తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు తుమ్మల శ్రీనివాస్, ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్లు మమత, మౌనిక, అంగన్ వాడి టీచర్ ఉమలత, గ్రామస్తులు లక్ష్మణ్, రాజు, నర్సయ్య, శ్రీనివాస్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ

నవ తెలంగాణ - సిద్దిపేట

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, కమిషనర్ ప్రసన్న రాణితో కలిసి ఆమె పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నారులకు చుక్కలు వేయించాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, కౌన్సిలర్లు, వైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డు లో...

నిండు జీవితానికి రెండు చుక్కలని, ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయించాలని 18 వ వార్డు బిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్, అంజిలు అన్నారు. పాత గ్రామపంచాయతీలో పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్పలత, ఆర్ పి ప్రియాంక, ఆశా వర్కర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో ...

ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని 35వ వార్డ్ కౌన్సిలర్ భుంపల్లి శ్రీలత శ్రీహరి వార్డ్ ప్రజలకు సూచించారు. వార్డులో పిల్లలకు పోలియో చుక్కలను వేశారు.

కురాకుల శ్రీనివాస్‌కు నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన సిపి ఎస్ ఉద్యమ నాయకుడు కురాకుల శ్రీనివాస్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డు - 2024ను అందుకున్నారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7వ తెలంగాణ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. యు.సుబ్రమణ్యమ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్‌లు కురాకుల శ్రీనివాస్‌కు సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డు - 2024ను అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ కూరాకుల శ్రీనివాస్ వృత్తి నిబద్ధత గత చరిత్రను, సమాజానికి ఆయన చేసిన సేవలను, ఉపాధ్యాయ వృత్తిలో చేసిన కృషిని, దీక్ష దక్షతలను కొనియాడారు. జాతీయ అవార్డ్ సెలక్షన్ కమిటీ సభ్యులు తాల్లపల్లి సురేందర్ గౌడ్ సూచనలతో, బి.ఎస్.ఎ. రాష్ట్ర అధ్యక్షులు, అవార్డుల సెలక్షన్ కమిటీ సభ్యులైన యం.యం.గౌతమ్ ల ప్రతిపాదనల మేరకు వాస్తవాలను, ఆధారాలను పరిశీలించి కురాకుల శ్రీనివాస్‌కి ఈ అవార్డ్ ప్రధానం చేయడం జరిగిందని నేషనల్ సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్లా రాధా కృష్ణ వివరించారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఇలాంటి అవార్డులను అందజేస్తున్నట్లు నల్లా రాధా కృష్ణ తెలిపారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదిచ్చేరి రాష్ట్రాలతో పాటు మహా రాష్ట్ర, అస్సాం, ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి సుమారుగా 600 మందికి పైగా డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్‌కు హాజరైనారని ఆయన తెలిపారు.

మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన



ఎస్సై పరశురాము

నవ తెలంగాణ-మిరుదొడ్డి

మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై పరశురాము తెలిపారు. సిద్దిపేట కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆదివారం మహిళల రక్షణ-మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై పరశురాము హాజరై మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్ట కరమన్నారు. స్త్రీ విద్యతో దేశాభివృద్ధి సాధ్యమని విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారన్నారు. సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ దయ్యాలు భూతాలు మంత్రాలు బూటకమన్నారు. సైన్స్‌ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో మీతల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.